శ్రీరస్తు.

మల్లికార్జున శతకము.

ఇది

మంగు వెంకటరంగనాథరావుగారివలన

ముద్రించి ప్రకటింపబడియె.



మొదటికూర్పు 1000 ప్రతులు

కాకినాడ.

శ్రీ వేంకటేశ్వర విద్యానాగరి ముద్రాక్షరశాల.

1913

వెల 0—2—0

శ్రీరస్తు.

మల్లికార్జున శతకము

సీ. శ్రీమహాదేవు డావామాక్షితో గూడిరా
డాయెగానేడు రాజవదన। యే యిందుముఖిపతి
కేమి బోధించెనో తలచడే నాపొందుతలిరుబోణి
దరిలేని విరహాగ్నితమకమగ్గలమాయెదిన మొక
యేడయ్యె వనజవదన। భావజుతమ్మిపూబాణముల్
నామీద పొంచివేయగ జొచ్చెపుష్పబోణి। యెటు
లవేగింతునోయమ్మ యేమిసేతు। ప్రాణనాథుండు
రాడాయెపద్మగంధి। వనితనీవేగి శ్రీశైలవాసుడైన।
మల్లికార్జుని దేగదే మధురవాణి॥ గీ. నిమిషంబునో
కచోట నిలువనేరనివాడు నీలవేణులయిండ్లనిలువ
నేర్చె। పలుమాఱునొకరితో పలుకనేరనివాడు ప
ల్లవాధరలతో బలుకనేర్చె। కలనైన నాయింటి గ
డపదాటనివాడు పొలతుల యిండ్లకుబోవనేర్చె
పాన్పుపై ననుబాసి పవ్వళించనివాడు భాముల కౌ
గిళ్ల బండనేర్చె। తలచ నేటికిదొల్లిటిదయలుతప్పె.

విభుఁడునామది నిటువంటి విధమెఱింగి । వనితనీవే
గీ॥ ౨. మేలిమిబంగారు మేడలోపల మేముతూగు
టుయ్యేలలపైదూగ జూచి । చూడచాలక విభుఁగా
ద్దరప్పించెనీదోషాన కొడిగట్టి దోషకారి । తరుణికి
నాయునుర్దాకకపోరాదు జాలిమాలియునికతాళ
లేను । నిలిచియుండినచోట నిలువంగనోపదుమఱి
ఛియుండెదనన్న మఱుపురాదు । ఏమిసేయుదు
ప్రియుబాసి యింతినేడు । నిదుర కంటికిరాదమనీ
లవేణి । వనిత॥ ౩. సతియనీనెమ్మోము చంద్రబింబ
మటంచు చేరి ముద్దాడునే చిగురుబోణి । కొమ్మనీ
పెన్నె ఱులొక్కదమతుమ్మెదలంచు దువ్వితాఁడవే
యుతోయజాక్షి । సుదతినీకెమ్మోవి జుంటితేనియ
టంచు మొనపంటనొక్కునే మోహనాంగి । యిం
తినీ పాలిండ్లు దంతికుంభములంచు గ్రుచ్చికౌగిట
జేర్చుకోమలాంగి । నాథుడీలాగులాలించినట్టి కిం
త । దలఁపకున్నావు నేనెట్లు తాళగలను । వ॥ ౪.
బాలప్రియుమునావద్దగైన కెమ్మోవిచెక్కిలికొ
నగోటజీరునమ్మ । కురులున్న గిదువ్వికొప్పువా
సవరించి మొల్లలుజాజులుముడుచునమ్మ । శీతలంబు

గమంచి శ్రీగంధ కస్తూరి పొందుగానా మేనబూ
యుచున్న। తేటయౌమృగ నాభితిలకంబునుదుటిపై
తీరుగాఁగొనగోటదిద్దుచున్న। పొలతిచెలికాడునీలా
గుబుజ్జగించి। కొమ్మ మరుకేళిరో నన్ను గూడునమ్మ
ప॥ ౫. ఫాలలోచనుడునాపాలిటివాడంచు కొమ్మరో
నేజాలనమ్మియుంటి। నందివాహనుడు నాపొందు
కాడంచును వనితరో నేజాలవలచియుంటి। యిం
దుశేఖరుడు నాయిష్టదైవమటంచు వెలదిరో నేజా
ల వేడుకొంటి। ఫణిరాజధరుడునాప్రాణనాథుడ
టంచు మగువరో నేజాలమరులుకొంటి। నెలతయీ
లాగునామదినిండియుండ। నలుగతప్పేమి జేసితి
నమ్మనేను। పని॥ ౬. వ్రేసుతో నావిభు పిలువనంపిన
రాడు మనవిచే బంప నామాటవినడు। దినభక్ష్య
మంపిన తనచేతబట్టడు సుగంధము బంపిన మేన నలది
కొనడు। అంగుళీయకముల నంపిన ప్రోడుపదప
ద్యమంపిన చదువుకొనడు। వాగాలు చెలిచేతబం
పిన నొల్లడు పూబంతులంపిన పుచ్చుకొనడె। మగు
వకోపంబునామీదమానడమ్మ। యింతినామీదదప్పే
మియెంచెనమ్మ। ప॥ ౭. ఒకవేళ చెలికాడు శుకవా

ణిరమ్మని చేసైగ కనుసైగ జేయునమ్మ। యొకవే
ళ నావిభు డొప్పైనపలుకుల మాటాడుమనిబతిమా
లునమ్మ। యొకవేళ నాపతియొద్ద బరుండవేయం
చు వేమఱు గారవించునమ్మ। ఒకవేళ నాప్రియు
డొనరంగమరు కేళిగూడవేయని నను వేడునమ్మ।
పిన్ననాడెల్లనీలాగువన్నె కాడు। తెరలిబలుకుచు
వెను వెంట దిరుగునమ్మ। వని॥ ౮. సుదతినానాథుని
సొగసెల్లగనుగొనిభ్రమసినిమిష మెడబాయదమ్మ
తరుణినాప్రియునకు తరితీపు పుట్టించి తిరిగియే
మే మొబోధించెనమ్మ। భామనాచెలికానిభావం
బురంబిల్లగోర్కె మన్మథుకేళి గూడెనమ్మ। మగువ
నావిభు డెడ మరులెత్తమచ్చిక మందుబెట్టగ ని
ల్లుమఱచెనమ్మ। మమతబుట్టించి చాలించి మరులు
కొల్పి। భామపురుషునినన్నె డబాపెనమ్మ। వనిత॥ ౯.
తమ్మిపువ్వులదండదట్టముగాజుట్టి సొగసైన కలువ
పూజోడుదోడిగి। మల్లెపువ్వులపాగ మఱియొప్ప
గాజుట్టి బటువైన గేదంగిబాకు జెక్కి। చిలుక తేజీనె
క్కి చెఱుకువిల్లెక్కిడిదొంతరమల్లెలతూపుదోడిగి।
శారికాకీరముల్ బారులు సేయంగ కోవెలబలములు

గొలువగాను । మహమహదం దెత్తినామిదమానకిప్పుడు
ప్రాసి వేయుచుసున్నా డుప్పుళ్ళవోటి । వ॥ ౧౦.

బావిల్లివంటిని చక్రాని నెమ్మోము కందియు
న్న దదేమె కుందరదన । కన్నులబెట్టిన కాటుకగ
సుగొన్న కలగియున్న దదేమె జలజగంధి । ము
ఖమైన వ ఖమంజిముత్యాల వేసులు సలపకున్న
దదేమె యంబుజాక్షి । గబ్బిగుబ్బలమీదిఘనసార
గంధంబు గరగియున్న దదేమె కంబుకంఠి । చెప్ప
వే మదిపోపలి చింతదీర్తు । నరుచు చెలికాడు నా
మది యలుకదీర్చు । వనితసి. ౧౧. పుష్పవోపల తా
విప్పట్టినయట్లుండు శివుడు నాకౌగిట జేరనేని । నీ
రుక్షీరపువోన నిలిచిన యట్లుండు హరుడు నా
తో మాటలాడెనేని । చంద్రునిలోకళల్ జన్మించిన
ట్లుండునిందు శేఖరుడు నన్నేలెనేని । కుందసమ్మున
మణుల్ గూర్చినయట్లుండు నందివాహనుడునన్
బొందునేని । ఃడముభోగంబు లవియెన్ని కల్గనేని ।
పతినిగూడుటె సామ్రాజ్యపదవిభుని । వని. ౧౨.
బంగారుతగనైన చెంగావిచీరెయు పొంగారగా
గట్టిపాల్పుమీట । రంగైనవరెసాటు చెంగులుజీరా

డ ముంగురుల్విడజారి మురిపెమునను। గంగాధరుని
చేత శృంగారముగ బట్టి సంగీత సాహిత్య సరసముగ
ను। జంగాలపచ్చ చే రంగులు దీసిన ముంగిళ్ల
చంగిసముదముతోడ। చలువచప్రంపుసీమలసరస
గతుల। గలసియుండినయటుల నేకలసుగంటి।
వని. ౧౩. జాళువాబంగారు సౌధంబులోపలమల్లెపూ
వ్వుల పాన్పు మరుగుజేరి। పలుహాలువిధముల ప్రా
ణనాథుడు నేసుపిరి పూలబంతుల వేటలాడి। కటకం
కణంబులు ఘల్లుఘల్లని మ్రోయుచుండ కందుకము
ల గుప్పలాడి। చౌశీతి బంధముల్ సరిపోర పెనగు
చు సంపంగి సూనెల జల్లులాడి। అల్లిబిల్లిగ నర్తిల్లిన
తడు నేసు। గలసిగూర్చున్న సుద్దుల ఘనత దెలిసి।
వనిత. ౧౪. పరమాన్న భక్ష్యముల్ పెట్టుకవచ్చేరు భు
జియింపరే మీరు పొలతులార। పన్నీరుగంధంబు పై
బోయవచ్చేరు యలముకోరే మీరలతివలార। మరు
వంపు జాజిపూబంతులు దెచ్చేరు ముడుచుకోరే మీరు
ముదితలార। బాగైన కపురంపుబాగము దెచ్చేరు వీ
డెముల్జేయరే వెలదులార। ప్రాణనాథునియెడబా
సిపడతులార। మనసుబట్టదు విని పైమగువలార। వ

నితే. ౧౫. ఖండేందుధరుఁడు నాకౌఁగిటిఁబోఁజేరు మ
క్కువనామీఁద మఱచినాఁడు । నీలకంధరుఁడు నా
నేరమేమెంచునోఁదెలిసి రాఁగదవమ్మ తేటగాను । గ
జచర్మధరుతోడఁ కలవి లేనివిగొన్ని కల్పించి చెప్పు
నో కంబుకంఠి । మిన్నేటిడాల్పంగ క్రన్నన జేసిన
తగవుగాదను పోఁడుతరుణినీవు । ఎంత సేయంగ
నాప్రాణవిభునితోను । విన్నపము సేయఁగ దవమ్మ
వేగమునను । వనితనీ॥ ౧౬. చదువ రేభవ్యకథల్ స
కియలందఱుఁగూడి యంగజుబలమెల్ల నడఁగుఁగాని
పాడరేరాముని పలుకరాఱుమీరంత కోయిలకూఁత
లుఁగూలుఁగాని । పదిఃహాఱుముఖముల ఫణిరాజుదల
చరేమలయహాని లవ్రువిసరుమాసుగాని । గొనబుజ
వ్వాజియుకోసలపై జల్లరేచిలుకదాఁడులు నైసచె
దురుఁగాని । రాహుకేతుల దలచరేరమణులార ।
జడిసిచందురు కళలెల్లజరుగుఁగాని । వని॥ ౧౭. క
ఱకువిల్తుమొగలికత్తి సల్పిననాఁడెయుదుటు పా
లిండ్లపై నుంచుకొంటి । వలరాజుచెఱకు విల్వంచి
పూనిననాఁడెకౌఁగిటిలో జేర్చిగట్టుకొంటి । పచ్చనివి
లుఁడుబాకు దూసిననాఁడెయధర పానంబిచ్చియా

డుకొంటి। యలరువిల్తుతుపూవు టలుగుదొడిగినసా
డె కడిసిపొంత్ర రతులగాచుకొంటి। కొమ్మనామే
లుమదిలోనకోడెగాడు । తలచుచున్నాఁడో యి
ప్పుడాత్రమణఁగూడి । వనితనీ॥ ౧౮. చందురుండుదు
యాద్రిసరస జేరకమున్నె సారిది వెన్నెలచిప్ప
జొరకమున్నె । కలకంఠరవముల కలుపగూడక
మున్నె గగ్గోలురోదన ల్గాకమున్నె । త్వరితంబు
గాగంధవహుడు బుట్టకమున్నె గొనరక పసరుపై
కొనకమున్నె । మదనుడత్యుగ్రుడై పుచ్చరించక
మున్నె పెడవింట శరములపడకమున్నె । గండుతు
మ్మెదరొదలిమ్ముగాకమున్నె । వనితగూడుచున్నవాఁడా
దిపదవికొమ్మ । వనిత ॥ ౧౯. శంకరుడొకనాడు
సంతోషముసుబొంది మేలిమిబంగారు మేడపోస ।
మగువరమ్మనిపిల్చి మాట్లాడవలెనని యొయ్యారపై
నపూశయ్యపైని । గ్రుచ్చికౌగిట జేర్చుకొనినన్ను
ముద్దాడిపచ్చరాకెమ్మో విపంటనొక్కి । చెక్కిలి
కొన గోరజీరిముద్దిడి చీరకుచ్చిళ్లుపదలించి కోడె
కాడు । పువ్వుదండలు మెడవేసిబుజ్జగించి। యొనసి
యేమేమొనింతగానింపొనర్చు । వనిత ॥ ౨౦. అత్త

దునన్నె దబాసి యాలస్యమాయెను తోడితేగదవ
మ్మతో యజాక్షి । యతనికౌగిట జేర్చి జతబెనంగగ
గాని మదితాపమారదే మందయాన । యతడు చేప
ట్టిన న్నాదరించక గాని మరుబాధ బాయదే మధుర
వాణి । యతనితో వాశితిరతులదేలకగాని రతికాం
క్షతీరదే రాజవదన । యతనికెమ్మోవిపైపంటనాన
కున్న । విరహవేదన దీరదే విమ్రిమోష్ఠి । వనిత ॥ ౨౧.
భామరో నేనొంటిపాన్పుపై బవళించి నిదురబోవుచు
నున్న నిన్న రేయి । కలలోన చెలికాడు కౌగిటనో
జేరి కమ్మవిల్తుని కేళిగల సెనన్ను । మఱి గొంతద
డవుకు మగువనే మేల్కొన్న యెదుట లేడాయెనే
యెమ్మెకాడు । ఎంతపాపపునిద్రయింతియీ వేళ నే
నెక్కడికలగంటి నేమిసేతు । మమత బుట్టించె మ
న్మథుమాయగాక । చెలువుడిందేల వచ్చెనే జలజ
గంధి । వనిత. ౨౨. ఇంపుతో నీకౌగిలియ్యవేయని
మున్ను కోరుచుండునునన్ను కోమలాంగి । కులు
కుగుబ్బలజొమ్ముగుమ్మవేయనికొనియాడునేనన్ను
ను నంబుజాక్షి । పలుమాఱుని మోవి పానకమిమ్మ
ని బతిమాలునేనన్ను భాసురాంగి । కొసరియింకో

కసారికూడ వేయనిమున్ను గౌరవించునె నన్ను కంబుకంఠి। మున్ను నీలాగు సారెకు నెన్నుకొను చు। నన్ను నెడబాయజాలని వన్నెకాని। వనిత, ౨౩. అతడు నామాటకు సమగిసపాటకయున్న ప్రాణనాథుండమ్మ పద్మగంధి। కలబోసనైననుకపట మేమెఱుగని పొందుకాడుగదమ్మనుందరాంగి। యే ప్రొద్దునాయిల్లు నెడబాయజాలని జీవితేశుండమ్మ చిగురుబోణి। నిండుకౌగిటబోసనుండి నిద్రించెడి కోడెకాడుగదమ్మ కోమలాంగి। మునుసీలాగుస న్నేలు మోహనాంగి। నెట్టునెడబాసి యుండు నె యింతినేడు। వనిత. ౨౪ వినవమ్మనా ప్రాణవిభుని వన్నెంటిన బహుళ్ధసంబిచ్చెదభాసురాంగి। చెలి కాడాబోడను జెలిమిచేయించిన చిలుకతాళిచ్చెద చిగురుబోణి। విటకానియీవేళ నిటుతోడితెచ్చిన కంకణాలిచ్చెదకంబుకంఠి। కాంతునీవేళ నాకౌగి ట జేర్చిన భుజకీర్తులిచ్చెద పువ్వుబోణి। మేనిసొమ్ము ల్లనీకిత్తుమీననేత్రి। ప్రాణనాథుని ననుగూర్చు పద్మ గంధి। వనిత. ౨౫. సారునో గుత్తులో నకియనీపా లిండ్లు సొగసు కుసుమమిచ్చి జాతునటవె। యు

న్న దో లేనిదో యువిదనిమ్మఘ్యాంబుభావించిపిడికిట
బట్టినటవె। తియ్యగోప్పుల్లసో తెలవనీ కెమ్మోవిసు
ళువుగాలించులాడ జూతువటవె। భావజుపడగయేమొ
బంగారుగిన్నెయో యింతిరో పతుల సొత్తెంతు
నటవె। యనుచు బలుకుచు ప్రాణేశుడనుదినము
। వలపు పుట్టించి రాడాయె పన్నె కాడు । వనిత.
౨౬. మరులనియున్న నామన సెటువంటిపోముటి
చియుండెదనంటె మరువరాదు। దరిలేని విరహా
గ్ని తమకమదెట్టిదో నిలిచియుండినచోట నిలువ
రాదు। పరిపముగానియ్యనివలపెటువంటిదో పలు
మారు నొకరితో పలుకరాదు। పడలేని కామాం
ధకారమదెట్టిదో నిమిషంబుకంటికి నిదురరాదు।
పగలురేయియువిరహ మేప్రొరుపరాదు। ఇన్ని
యొనగూడె సతికిన్ని ప్స్ప్యపించి। వని. ౨౭. సొగ
సులత్తురికనోనల్ సోకులెక్కుడీపంటె మొగమెత్త
డాయెనేమున్దునమ్మ। కటువైన మోవిపై గాటులె
క్కుడీ పంటెమాట్లాడడాయెనే మందయాన। క
పురపు రిడెపు కట్టులెక్కుడీవంటె చిన్నబోయియుం
డెనేచిగురుబోణి। పదములకుంకుమప్రతిభలెక్కు

జీవంబెుయలిగ్గరాఢాయెనే యమ్మచెల్ల । యేమి యంటినె నావిభునిందువదన । వనితసనియేమి న పుణ్య పళపుగాక । వనిత. ౨౮. చెలికానిగూర్చినా జీవంబునిలుపవే పుణ్యంబుగాద శేుఫ్రష్వబోణి । నా తినాప్రియునితో నామన్విచెప్ప వేజాగేల సెసెగే జలజనయన । వలపుపుట్టించవే వరునిరప్పించ వేచ లముసాధించవే జలజగంధి । మదితాపమణచవే మగనిరప్పించవే మనమాలకించవే మందయాన । విరహామగ్గల మాయెనేవ్విదుమ్మోష్ఠి । జీవితేశునిన నుగూర్చు చిగురుబోణి । వనిత. ౨౯. వగగుల్కు చక్కనివానినెమ్మోము నాకన్నులజూడగా గలు గునాకో । వరశంఖమునుబోలువానికంఠంబునా కౌగిటజేర్చుట కలుగునాకో । వలపుతేనియలొ లుకువాని కెమ్మోవినికసిదీఆనాకగాగలుగునా కో । వనజమ్ములను గేరువానిపాదముల నాకర ముల నొత్తగా గలుగునాకో । వానిపలుమాఱు చెనగినే వానితోడ । కలసిపైకొనిరతిజేయ గలు గునాకో । వనిత. ౩౦

ఫురహారుడొకనాడు పూపోశినను మెచ్చిగా

రవంబున గస్రిచ్చికౌగిలించి । ఘాలిన్యరోపిరిపూల
పాన్పుపైబపరించి మోహము మోహమున జేర్చిపుష్పబె
ట్టి । రాజించుజరిబాబు రైకట్టుపడలించి కులుకు
గుబ్బలపైన గోరులుంచి । ముదముతో నాకోక
ముడియుడా వదలించిపొంచిసన్ కరగించిబుజ్జగిం
చి । ముద్దునీలాగునన్నెంతో మోహపఱుచు ।
నాథుడేరీతినుండెనో నన్ను మఱచి । వనిత ॥ ౩౧.
అతివనాపిభునితో నలగియుండిననాడు సరిలేని
మణిబన్నసరములిచ్చె । తరుణినావరునకు దక్క-
కుండిననాడు ముఖ్యమైనముత్యాల ముక్క-రిచ్చె ।
పణతి నాప్రియునితో పల్క-కుండిననాడు ఘన
మైనవజ్రాలకమ్మలిచ్చె । కలికినాపిభునితో కాఱు
జేసిననాడు ఘనమైనకీలు కంకణములిచ్చె । కాం
తమరుకేళిలో నన్ను గలయునాడు । వలయునది
యెల్ల నిచ్చెనువన్నెకాడు । వనిత ॥ ౩౨. పెన్నెఱు
ల్విడజారిపేరుపుల పయినాడతళుకు పాపటబొట్టు
తాండవింప । రాజించు హారుమంజియాణి ము
త్యాపుసర్లుజడిగొని యెదపైనిచౌకళింప । బాగుగ
గబ్బి గుబ్బలపైనిబూసిన శ్రీగంధకస్తూరి చెమట

జార । ఘనముగా మొలనూలి గంటలు మ్రోయం
గ కాళ్లనందెలు ఘల్లుఘల్లుమనగ । నిన్ని యుపరతి
। చేయంగనిచ్చినజిలు । నతిపకలగంటి రాత్రియేన
మ్మచెల్ల । వని॥ ౩౩ • ముదిత మోహామునిచ్చి ముద్దా
డినను వాని మోముగాదటవమ్మ ముద్దుగుమ్మ । మొ
నపంటి చేనొక్కి మో వియానని వాని మోముగా
దటవమ్మ మోహనాంగి । కొదమగుబ్బల కొద్దిగుస్రి
మ్మిగూడినవాని మేనుగాదటవమ్మ మీననేత్రి । వగ
గుల్కురతులచే వలపించినను వాని సొగసుగాద
టవమ్మసుందరాంగి । యింత మాత్రమున కే జూతు
మింతినాతో । పంతమాడంగ నిటువచ్చె భామనే
డు । వని॥ ౩౪ • రంగైన మొగలిపూ రామసింగొన
రించి కొమరొప్పపాగడ పూగుండమర్చి । మందా
రమరువమ్ము మంచుచాలగ జేషిమనమైనకుసు వే
రుగజము చేసి । నెరయగన్నెరు మొగ్గనిష్పగాజ
ల్లించితమ్మిపూ మొగ్గలతడికగట్టి । పువ్వుజొమ్మున
కేత్తిపాదరింద్లలోడాగి కలువలానిక చేసి కాచిమ
రుడు । కులుకుగుబ్బలనందున గుజియొనర్చి । గొ
బ్బునసురంజకము సేయుగుండెలదర । వనిత ॥ ౩౫

పడకింటిలోపల పాన్పుశృంగారించియెదురుజూచి తినమ్మయింపుపడను। నడిరేయిగావచ్చె నాప్రాణ నాథుండు నికనేమివచ్చునే యిగుబుబోణి। యేక లిక్రతోగూడి యెచటనుదిరిగెనో మాటుమణిగె నూరు మంపుమూన। సిరుతేలవిరుతేల శ్రీగంధ మేలనాసొగసె వరుజూతురేసుందరాంగి। యత డురాడాయెనిది వరకమ్మచెల్ల। తరుణియీరేయి నేనేవరిజూపినాను। వనిత॥ ౩౬. చెలదిరో నాచెల్లి వెగటాయెగాబోలు చులకగాజూచనే సుదతిగూ డి। కనిలేనిసుద్దులేకలికి చెప్పెనోగాని నెనరులే దాయెనేనీలవేణి। వేడ్కనినేనొక చెలదిచేబం పిన మనప్పైగెకొనడె యెమండమూన। కలికిబెట్టి నమందు తలకెక్కెగాబోలు నాపొందుతలచ డే నళిననేత్రి। యేమిచెప్పుదునా విభుడింతినన్ను। జూచువారలనో జులక్రజూచెనమ్మ। వనిత॥ ౩౭. ప లుమారుమరుచేతి బాధకోర్వదటంచు విన్నవించ రెమీరు చెలదులార। దరిలేనివిరహావేదనకు తాళ దటంచు బొసగంగనాడరే బొలతులార। మదన ఘాతముసోకి మరులుప్పైనటంచు మాటలాడరె

బోయిముగువలార । కడలేనిచందురు కాకకోర్వవ
టించు కరుణానాథరెచాల కాంతలార । తపముసే
యక యీవేళ తరుణులార । విస్మయించరె విభుప
కువిశదముగను । వనిత ॥ ౩౭. మున్ను నాపెన్నిఱు
ల్లుడికిపండనినాడు కసుతళుక్కుబొక్కంత గనని
నాడు । కులుకుగుబ్బలమీద మొలకలెత్తనినాడు ప
లుకనేరని పసిబాలనాడు । చూపులుముంవాడి చు
ఱుకెఱుంగనినాడు కపటమే నెఱుగనికయ్యనాడు ।
సతిపతిరతిదేలుగతియెఱుంగనినాడు పతినెఱుంగ
నిచిన్నపడుచునాడు । పుష్పదండలు మెడవేసిపో
సగునాడు । చెలియనినుబాయనని బాసజేసినా
డు । వనిత ॥ ౩౮. చెలగిబవిరెలకు జెవులుద్రిప్పుచు
నోర్తుసొలపుజూపుల మరులొల్కబపగాను । చి
లుకపలుకులుతేనెలొలుకబలుకుచు నోరుజుంటి
వాతెరచవిజూపగాను । సొగసైనతన మేని సొగసు
చూపుచునోర్తు గుబ్బలబొమ్ముసగుస్మిమ్మగాను । గా
నవిద్యలమది గరగించియొక్కతె సరసపుమును కే
ళిసల్పగాను । నెలతలకులో లుడైనాడునీటు కా
డు । మరులుకొన్నాడఁగదెవారిమాయలకును ॥ వ.

దినమొక యేడయ్యెదిగులయ్యె నామది నిక నేమియందునే యిందువదన । పలుమాఱువలపులు బాయక నామది సంతాపమిపుడెచ్చె నన్ను తాంగి॥ యనవరతము చింత ఘనమయ్యె నామది నెంత చింతింతు నేనేణనేత్రి॥ నట్టేటిలోనుండు పుట్టిరీతిగ నాదు మది కేదిపోచ దేమందయాన । యెటులవేగుదు నీరేయి యెమ్మెకాడు । రాకయున్నాడు నన్నింతరవ్వజేసి । వనిత॥ ౪౧. వానిచక్కని మోము వలపుతో ముద్దాడు వనిత రానిచ్చునే వగపుగాక । వానిపల్చని మోవి తేనెలానిక కొమ్మయిటుజూడనిచ్చునేయింతిగాక । వాని కౌగిటిలోన వసియించు విరిబోణియుండనిచ్చు నెయట్టియాసుగాక । వానితో రతి కేళి పూనిసల్పినయింతి పంపునేయుచటికిభ్రాంతిగాక । వానినన బనియేమినావ్రాతయిపుడు । చేసెనగుబాటు నాసాటిచెలులలోన । వనిత॥ ౪౨. కొసరనామీదను విసరసాగెద వేల పవనుడా నినుత్రాచుపాముగరవ । పంతువెన్నెలచేత బలిమిజూపెద వేల సోముడా నీరూపుసున్నగాను । తలదిమ్ముకొని నీవుడవిలికహానెద వేల కలకంఠ నీరూపు గట్టుబడను

పూప్రట్టుములుదొడిపొంచివేసెద వేలమన్మథాసిరూ
పమండిపోసు। మిమ్ముదూరుట లిప్పుడు మేరగా
డు। సఖుడు వచ్చినపనులన్ని సఫలమగును। వని
త॥ ౭౩. బ్రహ్మాదులకైన భ్రాంతివాటిల్లదె ముద్దు
గుల్కెడిదీని మోముగన్న। పరమయోగులకైన
మరులుప్పతిల్లదె నరసవసౌతీయవాతెరనుగన్న। స
న్న్యాసులకునైన సముకొల్పదేబుద్ధిగమనించిదీని
పైపయిలుగన్న। జడదారులకునైన పాడకట్టదెజా
లి మరులుగొల్పెడిదీని మాటవిన్న। దీనినెంచంగ
దర దేవస్త్రీల్కైన। ననుచు ననుమెచ్చుచెలికాడు
ననుదెసింబు। వనిత॥ ౭౪. కానియేమాయెనే వాని
తో మాట్లాడ వనియున్న దిప్పుడుపలుకనేల।
యొంటిపాటునవాడు నింటికేతెంచిన చక్కగా
నాచేతజిక్కనప్పుడు। పడకింటిలోపల పైటకొం
గునవానిబట్టి పదిలముగా గట్టిపైచి। పాన్పుపైపడ
ద్రోసి పైకొనిటొమ్మెక్కి కొక్కొకబంధానగూడి
కూడి। కొమవసేయక జడకొద్ది గొట్టినేను। ది
క్కునీకెవరిపుడని దెలుపగలను। వనిత. ౭౫. కలికి
నాతోనల్లకారణంబేటికి కులుకుగుబ్బలజొమ్మగ్రు

మ్మగడవె। చిలుకలకొలికిసీబిలిబిలిపలుకుల వేఁమ
తోనను జేరిబిలువగడవె। పల్లవపాణిసీ పలుచనికె
మ్మోవి జుంటివాతెర చవిజూపగడవె। కలకంఠియి
ల్లాలుగన్నులనొత్తిని సొంపుచూపులనన్ను జూడగ
దనె। యేలదయసేయవేనన్ను నిందువదన। య
నుచు బల్కెను ప్రాణేశుడలిగినాడు। వనిత॥ ౪౯.
ప్రాణేశుడలిగినాని పడకింటనుండ గాజూచిరాగవ
రమ్మనుడతులారా। వనజాక్షినావిభు వద్దనుండగ
జూచికోపించు టేమియనొమ్మలారా। సామమునను
ప్రియ సఖునినాయింటికి వేడితేగదవమ్మ వెలదు
లార। కలయికలోనడి గదిసిమాట్లాడిన బుద్ధిచె
ప్పరేమియు బాలతులార। బలిమిచేయకరాదింక
భామలార। చూపవేయరేమిరింక సుదతులార।
వనిత॥ ౫౦. ప్రియుతోజెప్పికాని మిన్నకున్నానిన
నలుకనేమిటి కిప్పుడుండు మృగాక్షి। గరిమెతో నె
మ్మోము గదిసియుద్దానన నెగ్గులేమిటి కమ్మయిం
డు పడన। ముసిముసి తోక మ్మోవి మొనవంటనొ
క్కిన తప్పులేమిటికమ్మ తలిరుబోణి। కరుణచేచా
శీతగతుల చేజెనగన నేర మేమిటికమ్మకీరవాణి। కో

పగించియు నామీదకోడె కాడు । పలుకకున్నాడు నామీదసలుక జేసి । వనిత॥౪౭.వన్నె కాడరుదెంచివ చ్చెనంచెవ్వతె వలపించెనోనిన్ను వన్నెకాడ । య లిగియుండినలాగు దెలిపినిన్నెవతె కూడెరానీ తోడకోడెకాడ । రవ్వజేసెనటంచు రప్పించియె వ్వతెచేరరానీతోడచెలిమికాడ । పల్కనంచీవేళ పల్కనిన్నెవ్వతెసొక్కించెరానిన్ను సొగసుకాడ। యింతచలమేలరా నీకునెమ్మెకాడ । యనుచునా ప్రాణవిభునితో నంటినేమొ । వనిత. ౪౮. చెలికా డునన్నింతచేసెనేపలుమాఱు గెరలుచుచిక్కనా కేలుజేర్చి । పాన్పుపైబవళించి ప్రాణనాథాయని య రలేనిచింతచే కలవరించి । తలపోసిమదికొంత తల యూచిసారెకు నులికి దిగ్గునలేచి యుస్సురనుచు। వేమాఱుదైవంబు వెతనొందజేసెనేయని నేలవ్రా లి కన్నీరునించు । ననుచుపతియున్న చోటికిన తివనీవు । చేరినెనరంట నామన్వి జెప్పవమ్మ । వనిత. ౪౯. ఏకల్కి చెలికానిరాకుండ వడకింట గట్టిగా చెంగున గట్టుకొనియె । యేమెలందుకవాని భావం బుగరగించి యెదుటపాలిండ్లపై నుంచుకొనియె ।

యేకొమ్మ నాపిభుజో కొట్టిపలుమాఱు కొమరొప్ప
మరుకేళిగాడుకొనియె। యేభామనాపతి నేమర్చి
వలపించి కపలనీయక వానిగలసికొలియె। జంట
బాయక యెవ్వతో వెంటదిరిగి। యిందురానీకపతి
నటునేలబట్టె। వనిత॥ ౫౧. ఇంతినాపిభుజూడ నెదు
రేగనారెండుకన్నులుకదలునే సన్నుతాంగి। మ
గువనావగకానిమదిబోనదలచిన పాలిండ్లుపొంగు
నేపద్మగంధి। పడతినాప్రాణేశుపలుకు విన్నంత
నెనివియుపీడునేనీలవేణి। కలికినాచెలికానికన్ను
లజూచినమరునిల్లుచెమరించుమందయాన। కదిసి
పిలిచినపదునాఱుకళలుబూని। పుల్కరించును మే
నెల్ల పువ్వుబోణి। వనిత॥ ౫౨. చెప్పినప్పుడువాని జే
రికొల్వగనైతి నొప్పుగాబాదంబులొత్తనైతి। పిలిచి
నప్పుడెవాని బెనగిపైకొననైతి నిండుకౌగిట జేరిపం
డనైతి। యిచ్చినప్పుడెవానినలుముకో లేనైతి కు
లుకుగుబ్బలజొమ్ము గుచ్చనైతి। వలచినప్పుడె
వాని వలపింపలేనైతి సొలపుజూపులమరుల్ గొలువ
నైతి। వంచనములేక రతులదేలించనైతి। మొదలు
నేనటుసలుపక మోసపోతి। వనిత॥ ౫౩. ఇన్నాళ్లే

వంటినాయెమ్మెకాదటవమ్మమాట్లాడమని బతిమాలుకొనను। చిన్నిప్రాయమునాటిపన్నె కాదటవమ్మ వేసూటు ననుగారవించుకొనను। ననునెడబాయనియనువుకాదటవమ్మ వెనువెంటదిరిగిన న్వేడుకొనను। ముందునేమరని నాపొందుకాదటవమ్మ నిండుకౌగిటజేరి పండుకొనను। సహాయని నాప్రాణసఖుడటంచు । కోరిమరుకేళిసేయను గూడుకొనను। వనిత॥ ౫౪. అడవిగాచిన వెన్నెలాయెగానిరేయివగకాదు రానినాసొగసులెల్ల। జాలనున్న నికొండచందంబుగా నామసఖుడురానట్టి నాసరసమెల్ల। భానుడు భోడఘునిపగలాయెగానేడు ప్రాణేశురానినాప్రాయమెల్ల। జలజాతములులేనికొలకులునాయెగా చెలికాడురానినాచెలిమియెల్ల।యేమిసేయుదురాడమ్మ యెమ్మెకాడు। ఏలరాడాయెనాపతి యింతులార। వ॥ ౫౫ ముక్కంటినాపయిదక్కియుండుటజేసి విరితూపులమరుండు వేయుచోనగె। యంబికాధవుడిప్పుడలిగి యుండుటజూచి పలుకూటు చిలుకలుపలుకజొచ్చె। ఫణిరాజధరుడునన్ బాసియుండుటజూచి కొసరక పవనుం

డు విసరసాగె। గరళకంధరుడునన్ గలియకుం
డుటజూచి కనులార వెన్నెలగాయ జొచ్చె। అం
దటీలాగుబాధించురంచుదెల్పి। ప్రాణనాథునిదోతె
ప్పుపద్మగంధి। వనిత॥ ౫౬.
ఎక్కగుఱ్ఱములేదు నెద్దునెక్కుటెగాని యుండని
ల్లును లేదు నొలికిగాని। కట్టువస్త్రము లేదు గజచర్మ
మేగాని పొసగకంచములేదు పుఱ్ఱెగాని। పెట్టసొ
మ్ములులేవు పెనుబాములేగాని పూయగంధములేదు
బూదిగాని। యేలభూమి యులేదుయీశాన్యమే
గాని పండస్థలములేదుకొండగాని। జోగివాడౌటదె
లియక సుందరాంగి। మరులుకొంటినివినవమ్మమం
దయాన। వనిత॥ ౫౭. తిరిపెమెత్తుచుభువిదిరిగెడు
వానికియీరేడులోకములేలగలిగె। గజచర్మమును
మేన గప్పెడువానికి చిలుతబెబ్బులివన్నె చీరగలి
గె। పెనుబాముసొమ్ములు పెట్టెడివానికినయమైన
మణిభూషణములుగలిగె। కొండపైబవళించియుం
డెడువానికీ మేలైనబంగారు మేడగలిగె। కుడువ
గంచంబుదివ్యమౌగృహముగలిగె। కలికినను పెం
డ్లియాడంగకులముకలిగె। వనిత॥ ౫౮. చిగురుటా

కుల బోలుచెలియనీపాదము లరటిబొందెల బోలు నతివతొడలు। ఇసుకదిన్నెలబోలునింతినీపిరుదులు గగనమధ్యము బోలుకౌనుతీరు। కోకంబులనుబోలు కొమ్మనీపాలిండ్లు గండుమీనులబోలు కన్నుదోయి। పూర్ణచంద్రునిబోలుపొలతినీనెమ్మోము నీలమేఘముబోలు వాలుకురులు। గలుగునీవంటిచక్కని కాంతనెందు। జూడలేదని మెచ్చినసొగసుకాని। వనిత॥ ౫౯. యెడబాసియున్న యాజాడెఱిగెవ్వతో నందుకొనెనునిన్ను పొందుకాడ। కట్టుచేసినరీతిగ ని లెస్సయెవ్వతో భ్రమియించెరా నిన్ను ప్రాణనాథ। మాటలాడకయున్న మారుండుసైపక బాధింప దొడగె రాఘాలనేత్ర। మదనుండునస్త్రులు మదినాటవేసెను చెలియరో నామీద నలుక జేసి। తడవు సేయకనాప్రాణధవునినీవు। తోడితెచ్చినబ్రతుకుదునోయబ్జాక్షి। వ॥ ౬౦.

నన్నిడనాడుటన్యాయమూనావల్లనేరమేమెంచితినీటుకాడ। విడనాడినన్నింతవెతనొందజేయుట పంతమా యిదినీకుబ్రాణనాథ। యింటిలోపల రాక నామేనిప్రాణముల్ చిక్కియుండదునాకుజే

పితేశ।అలగంగలోఁగూడిపలప్రవహించుటజడదారినీ
కిదెసాటిగాఁదుఁజేసుకుచునాప్రాణవిభునితోఁననువు।
సు।ఫ్లలుకనెంచితిని వేళ పద్మగంధి।వనిత॥౬౧. ముందు
నే నేమిఁముద్దాడుటేగాని యింటిరోఁముద్దిచ్చుటె
ప్పుడులేదు। పలుమాఱు నేమందుపలుకరించుటె
గాని యింటిపక్షనిపెల్చుటెప్పుడులేదు । రతికేళినే
ముందు జతపెనంగుటెగాని హెచ్చితానేసూడుటె
ప్పుడులేదు। కడసినేముందుగా కౌఁగిలించుటెకాని
యొలమి కౌఁగిటఁజేర్చుటెప్పుడులేదు। కలికినాఫల్లనే
మి కాఁగలదెకొమ్మ। వానితోఁగూడినాపొందువదల
కుండ। వని॥ ౬౨. వేమాఱుకనుఱెప్ప వేయకగను
గొందు నిందుకౌఁగిటిలోఁనపందునమ్మ। కనుచీకటి
ని మోము గననీకప్రియానదినమణిదీపమెత్తించు
నమ్మ। నును మోవిమొనపంటనొక్కి-మాట్లాడిన వి
డుతునో యనిసైగలిచ్చునమ్మ। నిదురలోఁకౌఁగిలి వ
దలుకోఁయని ప్రేమ గట్టిగాఁదుప్పటిగప్పునమ్మ। పగ
లురేయునునన్నెడబాయకున్న। పతికివెగటాయె
నాపొందుపణతుబాల। వని॥ ౬౩. మోవిమానగతన
మోవినాఁటుభటున సోకెనంచును మోము- భావ

డాయె। మిగుల మోహము చేత బిగువుకౌగిట జే
ర్చి హారమెత్తెనటంచు నలుక జేసె। కుచ్చిళ్లువదలు
గా వచ్చి నేవిదలింప గడపదాటెనటంచుగసరివేసె
సతిఃంభ్రమంబు నరతిజేయు వేళలో పదముసో
కెనటంచు పలుకడాయె। నొకటిచేసిన నొకటా
యె వికటముగను। దైవమేమని దూరుదు తలిరు
బోణి। వని॥ ౬౪. కోయిలయూరక
కూసెప్రఘనము లేవట్టిచిగురుటాకువాతబడును।ఈ
యెడకీ౦మాయింతగర్వమనీకువిరసమై టెక్కులువి
చ్చిపార। జడియకకూసెవుజాబిల్లినీకళల్వదియా
టు తుసకలై పదటగలయ। మదనవూపమ్ములుమ
దినాటవేసెప్ర చెదరినీయస్త్రముల్చెట్టుబట్టియెన్ని ది
ట్టినస్వినరాదేమిసేతు। నతడురాకున్న నవియెల్ల
జతనుగూడె। వనిత॥ ౬౫. వలరాజు చెఱుకువిల్వం
చి పూబాణము ల్వలుమారువేసెనేపడతులార। ప
ద్మారినామిప పండువెన్నె లచిచ్చు వెడచల్లుచున్నా
డువెలదులార। కమ్మపూగుత్తుల గంధంబుతోగూడి
తెమ్మెరవిసరెనే తెఱవలార। చిగురులు దనమది చె
లువారగా మెక్కికోయిలగూసె నేకొమ్మలార। తే

టులును జిల్కలునుగూడి తెగువ మోత్రత । తప్పక
నుచేయుచున్న పితాళ తేను । వనిత॥ ౬౬. విరహాగ్ని
శిఖలచే పెలదితాళగలేను నే నెల్లవేగ నేమించుబోణి
। గప్పి గుబ్బలమీద గట్టిగా గట్టిన రైకయు జిగిగనె
రాజవదన । యెదమీదపూసిన యింపైన పన్నీటి
గంధంబు కాకాయెకంజనేత్రి । కరములబంగారు
గాజులుంగరములు వదలి క్రిందనువ్రాలె వనితనే
డు । యగ్గలంబాయెమురులు స్నాసంతకంత । అతిప
యొర్వంగ వశముగాదయ్యో వేగ । వనిత॥ ౬౭. అ
డుగులచిగురాకు లంటించగావద్దు మురులవి మా
న్పనామగువనేడు । కొమ్మనాగుబ్బలపమ్ములుంచగ
వద్దు గాటంపువేదన గడవగలదె । పన్నీటికలపం
బు పడలెబోయగవద్దు తాపంబుదీరదు దాసిపలన
తాపురాకుల్లచేతతడయుక విసరిన కొకచల్లారునె
కంబుకంఠి । ప్రాణవిభుడిప్పు నాతోసుబల్కనేని ।
యిన్ని యునుబాయు నేటికేయిందువదన । వనిత॥
౬౮. నానిగన్నులబోడ వనితనేడబ్బెనా గణపతి
పూజింతు గలువనిపుడు । వేడుకగానేడు పెలదిమా
ట్లాడెనా కలుపలపూజింతు కాంతనేడు । కలికిరో

వాడునన్ గౌగిటజేర్చునా పొన్నపువ్వులవిష్ణుపూజసేతు। మొనపంటవాడునా మోవియునొక్కెనా చిలుం రౌతునుపూజసేతునప్పు। యెన్నివేల్పులనైన నేనెలమిగొలుతు। వాడునీవేళనను జేరవచ్చునేని। వ॥ ౬౯. చానసీగుబ్బల సరిరాకపూచెం డుపోడిమిచెడిచాలవాడుబారె। తొయ్యలినీమోముతో సాటిరాలేక కళచెడియున్నాడు కమలవైరి। వనితనీమోవితోవైరంబు జేకొని దొండపండూరక తునిసిపడియె। యువిదనీచెక్కులయుపమాన మొందక మెఱుగుటద్దముచాల మించుదప్పె। ననుచునీరీతి చతురోక్తులాడియాడి। యెచటికేగెనో వాడిప్పుడేమిసేతు। వ॥ ౭౦. గబ్బిగుబ్బల మీద గాటంపుగంధంబు బూయరేవిరహాగ్ని బాయుగాని। రూఢిగావట్టివేరులపీవనలతోడ వీచరే తాపంబు విడుచుగాని। యలరుల సెజ్జపైనల్లనసుంచరే పపనుభయంబెల్లవాయుగాని। చల్లనిపన్నీరుచల్లరేనామీదనఖికవౌసెగల్లెల్లనణగుగాని। విరహాపరితాపభరముపవేగజాల। వానిజెచ్చెరదోడ్తెముప్పూనిసీరు। వ॥ ౭౧. విరహానలవ్యాథావివశతన

నుజెందెనింకేమి సేతునేయిప్పుడునేను । మధురవ
స్తువులన్ని మగువరో నాకిప్పుడరుచిగానున్న దేయ
మ్మచెల్లి । సన్నజాజులు లేవె సఖినిప్పుకలువలె సెగవి
చుచున్న విచెలియవేగ । పన్నీరుగను గొనపడతి
యుష్ణజలంబు పాటిగానున్నది పాడిదప్పి । యిటు
లవస్తువులన్నియు వెగటులయ్యె । జాలవిరహాగ్నికి
నితాళజాలనేను । వనిత॥ ౭౨. విరహవేదనమానవె
లదిపూదోటకు బోదము పదవెయో పువ్వుబోణి । తా
పము చేతనే తరుణినిల్వగలేను పూదేనెవాకకుబో
దమటవె । సఖియయోగాగ్ని చేసెగలొందెనేమే
ను చనుదేరుదము పద్మసరసికిప్పుడు । పన్నీటికా
లువపజ్జబోదమురమ్ము మలయానిలమువీచుమగువ
యచట । నతివయీరీతి బలుమాటలాడజొచ్చె । న
నుచువేచెప్పిదోర్దైమ్మునతిప్రియమున । వ॥ ౭౩. వె
న్నెలచిచ్చులో వెలదియీవేళ లోబడగోరియు
న్నదితడవు లేక । ఫాలలోచనరమ్ము ప్రాల్మాలియుం
టివానిమిషమీభువిలోన నిలువదనుము । వేరెపుట్టు
వునందు వెలదినీదనుకొమ్ము వేయొకర్మమనిపొందు
వేడదనుము । గానగ్రికర్మనవచ్చి కాంతగావ

మటంచు బల్కఁగవలయును పద్మగంధి। యెన్ని విధముల నైనను సింధుధరుని। యింటికిని బోఁడి తేవ మ్మయింపుగాను। వ॥ ౨౪. తొయ్యలి ప్రాణేశుతో డ్తోఁ-ని వచ్చిన రాగిడిసికిత్తురాజవదన। ఫాలాక్షు డిపుడు నాపైకఁ-కువచ్చిన బన్న సరంబిత్తుపద్మ నయన। పతినాదు కెమ్మోవి పంటితోనొక్కఁ-న సంది టుపోఁడిత్తు సారసాక్షి। గుబ్బపాలిండ్లపైగోరుబుం చిననాడు బంగరుగుండ్లిత్తుపణతిసీకు। వాడుసురు కేళిలోనన్ను కూడెనేని। కొత్తకోకలనిత్తునే కో మలాంగి। వని॥ ౨౫. ముద్దుగుల్కఁ-చునీదు మోవి యానుదునను విభుడెందుబోయెనో వెలదినేడు। కమ్మపూవులచెండ్లు కలికిసీపాలిండ్లు ననిచెప్పమగ డేలయలిగెనమ్మ। రంభలునీతొడ లంభోజదళనే త్రియనిపల్కఁ-వాడెందు కరిగెనమ్మ। బోటినీభుజ ములు పువ్వుదీగెలటంచు పల్కఁ-నాడిపుడేడ బా సెనమ్మ। లలన నేవానిజూడక నిలువగలనె। విభుని దెచ్చినబ్రిదుకుదు వేగముగను। వ॥ ౨౬.

చాటున నేనున్న చోటికల్లనవచ్చి నామగుబ్బ లుబట్టునాతివాడు। కాంతరోనాకోక కట్టుకొంగె

దలించితోడలసందున కేలుదోపునమ్మ । తమిదీర
నా మోవి తనపంటనొక్కుచు మదనాలయము
జూడ మలయునమ్మ । కెంగేలవాడు నాకీల్జడబిగి
యించి మన్మథుకేళికో మనుపునమ్మ । యిన్ని భంగు
లనన్నేలియిందుధరుడు । చెలగినాయింటిచెంతకు।
జేరడమ్మ । వనిత ॥ ౭౭. మొలకనవ్వులు తియ్యమో
విపై జెలు వొందనాతోడపలుకును నాగయాన
శబ్దార్థచాతుర్య సంపన్నతయు నొప్పమాటలాడు
సువాడు మర్మమరసి । గీతపల్లవితాళరీతి చెన్నల
రార పాటలుపాడు నేపంకజాక్షి । రహిమీరుజంత్రి
గాత్రములతాలు గరంగరాగమేళన సేయురాజ
వదన । సకలవిద్యానిధియెగాడె జగతివాడు। వాని
నెడబాసి యుండనావశముగాదు । వనిత ॥ ౭౮. స
కలలోకావన సామర్థ్యదాతడు నన్నేలబోవడు
నాగయాన । దారుకావనమౌని దారకాముండైన
నన్నేట్లుకోరునునాతివాడు। యరమేనగిరిజాంబు
జాక్షినుంచినవాడునాచెంతజేరు నేనళినినేత్రి ।
తలపైననొకచాన దాల్చినవాడట దలచునేనన్ని వ్లు
తలిరుబోణి । మక్కువిక నేలవాని పైమగువనాకు ।

నైనజూడగ గోరెదనధికముగను । వనిత॥ ౭౯. మ
ల్లెపువ్వులుదెచ్చి మదనవిరోధినిపూజించిగలనెదపు
వ్వుబోణి। కలువపూగుత్తులకరశంభుబూజించికలనె
దమరు కేళికలికివాని। బొండుమల్లెలచేత పురవైరి
బూజించికలనెదవానినికంబుకంఠి । సంపగిపువ్వుల
సాంబునిపూజించి కలనెదనేవాని కమలనేత్రి। య
నుచునీరీతినాతోడ నతివబల్కె । ననుచుజెప్పవె
యిప్పుడు నతిప్రియమున । వనిత॥ ౮౦. కలికివాని
తోపొందుగలిగిన నీవేళకాముని పూజింతుగౌరవ
మున । వానివాతెరతే నెయ్యానగాగలిగిన వనితవ
సంతునివినుతిజేతు।వానినెమ్మోమును వలనొప్పజూ
చిన చంద్రునివలగొందు జాణనేడు । నాముచ్చట
లుదీర నాతోడబలికిన మనమారనర్చింతు మలయ
పవను । వాడునీవేళననుగా వవచ్చెనేని । నెయ్య
మొప్పగ మ్రొక్కుదుని యమముగను । వనిత ॥
౮౧. వలపుకాడిప్పుడు వచ్చునటంచును తెరువులు
జూచివేసారితమ్మ । నిచ్చనిచ్చలు వేడవచ్చునటంచు
ను మనలుచునుంటిని మగువనేను । నెలతనేనిటగో
న్ని నెనరెంచియలసితిని కనెట్టితాళుదునేమి.నేత్రు

ఘాలాక్షుఁడెప్పుడు బాయఁడటంచునే శకునంబుల
డిగితిచక్కఁగాను । ముందునాపొందుగోరెను ముది
తనేఁడు । వానితోఁబొందు సేయకవలపునిలుప । వని
త॥ ౨౨. నాతిరోవానితో నాముచ్చటలు దీరనెప్పు
డు మాట్లాడుదు నేఱుగఁబల్కుఁ । కడనుండిపసుబా
డగా నొల్లఁడెప్పుడు నన్నెట్టు విడిచెనే సఖినసము
స । పగతైనమాట్లాడ పగలాయెగానేను వానితోని
ప్పుడు వసజనేత్రి । ముచ్చటదీరంగ పచ్చవిల్తునికే
? కలియనాకబ్బు నేకంబుకంతి । వగలువలపునుని
లుపంగి వశముగాదు । ఏమి సేయుదు మరుబాకె
టులసైతు । వని॥ ౨౩. పురహరుఁడొకనాఁడు పూ
బోణిరమ్మని గారవంబున గ్రుచ్చికౌఁగిలించి । బాగై
నవిరి పూలపాన్పుపైపవళించి మోము మోమున జే
ర్చిముద్దుబెట్టి । రాణించుజరిబాబురైక గంటునడల్చి
కులుకు గుబ్బలపైనిగోరులుంచి । ముదముతోనాసీ
వి వదలించినను గూడి పొలుపొంద పలుమాఱు బు
జ్జగించి । ముద్దుగులుకుఁడి మాటల మోటుపఱచి ।
నాథుఁడేరీతి నుండెనో సన్నుమఱచి । వనిత॥ ౨౪.
కమలాసనుఁడు విష్ణుకలహించి యొకనాఁడు కాము

రినిజరూపుగానఁబూని। వరహావతారమై వసుధలో
హరిజొచ్చె హంసయైబ్రహ్మదాసరిగెదివికి । వసు
నాల్గులోకముల్వారి కించిగనరైరి శిరముపాదాబ్జము
ల్శివునిరూపు । గాంతనేనెట్టుల గాంతునేవానినికల
లోనురాడా యెకంబుకంఠి । యిహాపరములకు సు
ఖదాయియిష్టమైన । పదవులొసగెడివాడె నాప్రా
ణసఖుడు । వ॥ రా౯. వాగీశుఁడుశివుని వర్ణింపజాలక
తలవాకిటను బల్కు—వెలదినుంచె । పద్మనాభుఁడుభ
వుభాషింపజాలక వటపత్రశయనుడై వనధినొరిగె।
కరివాహుఁడు హాయిగనుగొనజాలక కాయమం
తట వేయుగనులువాల్చె । ఫణిరాజుపశుపతి బ్ర
స్తుతింపగలేక ధారుణిలోపలదాగియుండె । నిట్టి
వారలకలపి గాదీశుమహిమ । తెలియనేనెంతదా
న్ననుతెలుపలాపి । వని॥ రా౩. మంచులమారితో పొం
దుచేసిన విభుడిందేలవచ్చునే యిందువదన । యిం
దీవరాక్షిపు డిందుంచసైచునే యిందు శేఖరుబాసి
సుందరాంగి । చందనకాంతంబైన బంధుపద్మునకి
కు చందమాయెనుగదే మంచియూవ । ముందు
నాచెలికాని వంచుకోవలెనని పందెంబులాడెద కుం

దరదస। ఏంతగను బాయలేక నా విభుని పొందుమందు
బెట్టియు తసయిల్లు మనుపుకొనియె। వనిత॥ ౨౧. పటు
తరంబైన నా పంతంబు దీరంగ సతని నెమ్మోము
ద్దాడియాడి। కోలాహలంబుగ కోపంబుదీరగ కొ
దమగుబ్బలజొమ్ముగుమ్మికుమ్మి। కడలేని విరహాగ్ని
శాకచల్లారంగ సుసుమోవి మొనపంటనొక్కినొ
క్కి। తారుమారుగమేని తాపంబుదీరంగ యతనిమే
సకున్న సదిమియదిమి। విరులశయ్యను బలుమా
ఱు యింతరతుల। గలయనీకున్న మదిహాయిగలుగ
దమ్మ. వనిత॥ ౨౨. మిసుకుచన్నులగోట చెనకు
లిప్పుడునీకు నింపులైయున్నవి సొంపుకాద। నెమ్మే
నివలపుల నిగ్గులిప్పుడునీకు సందమైయున్నవి పొం
దుకాద। మసలికన్నుల నిద్రమబ్బులిప్పుడు నీకుని
మ్మళైయున్నవి యెమ్మెకాద। పలుమాఱు పెల్చిన ప
లుకనిదానితో వలపెట్టుగల్గెనో వన్నె కాద। యను
చుసాగ నెన్ని తినికాని యమ్మనేను। ఏమిపలికితి ప్రా
ణేశుడేలయలిగె। వ॥ ౨౩. కమలాక్షి వాడు నాగ,
బ్బిగుబ్బల కేలబట్టిన చాలునే పద్మనయన। మొనపం
టవాడునా మోవినొక్కినసేసు తమియంత దీరు

సేతలిరుబోణి। కలికిరో వాడుసన్ కౌగలించిననే
డు విరహావేదనబాయు విద్రుమోష్ఠి। హితవుతో
హారుడుసన్ రతులనుదేలిన సంతాపముణగునే స
న్నుతాంగి। యేమిసేతునువిరహామింకెట్లుపాయు
। తాళజాలనెయీవేళ తాపమునను। వ॥ ౯౦. వర
పరాక్తికముస్వాతివానగోరినయట్లుకుముదముల్చం
ద్రునిగోరినట్లు। నీలమేఘపుమెరుపు నెమలికోరిన
యట్లు కోవెలవనములు గోరినట్లు। ధరణిపైకడు
బీద ధనముగోరినయట్లు సారసంబు జలముగోరి
నట్లు।యఖిలదాతలనెల్లయర్థిగోరినయట్లుకోకం
బు లర్కునిగోరినట్లు। కుముదమకరందములతే
టి కోరినట్లు। కొమ్మసర్వేశ్వరునిపొందుగోరుచుం
డు। వనిత॥ ౯౧. పుట్టుపూర్వముశివుని గుట్టుదెల్పెద
నంటె తలిదండ్రులెవ్వరో తెలియరాదు। కులగో
త్రములు రెండుగుఱుతెరింగెదనంటె యేజాతివా
డాట యెఱుగరాదు। ఎందెందుగలడో నేనెందు
వెదకెదనంటె యందు గలడిందులేడనగరాదు ।
గట్టిగాచెంగునగట్టివేసెదనంటె పట్టుకోనెవరిచే
బట్టరాదు। ఇంతవాడనిమదినుతియింపరాదు। అ

తనిరూపెన్న నజునికినలవిగాదు । వ॥ ౬౨. భూచ
క్రమంత యుష్పాంగరథము జేసి యఖిలాగమం
బులనశ్వ జేసి । దండిగారవిశశి బండికన్నులు జే
సిరాజీవభవుని సారథిని జేసి । నాగాధిపతిబట్టినారి
గా సవరించి హేమాద్రివిల్లుగానెక్కుబెట్టి । కడు
వేదముల తురంగంబులు గా జేసి యాదినారాయ
ణునమ్ము జేసి । త్రిపురములయందుముక్కంటి తే
రజూచి । ధరణిగూల్చిన శివునినేదలచుకొందు । వ॥
౬౩. అతడేదైవంబని యనిశంబుమదినోస గొని
యాడితిని కానికోమలాంగి । పదివేలజన్మముల్ పా
పుహరుండనినమ్మి యుంటినిగాని నళిననేత్రి । ది
క్కుభవుండని మ్రొక్కివేవిధముల వేడుకొంటిని
గానివిద్రుమోష్ఠి । గతిమనపాలిటి గలపశుపతి
యని వరములడిగితిగాని వనజనేత్రి । కోరిశివు
మ్రొక్కనే వేడుకొంటిగాని । యితర మెఱుగదు
నామది యిందువదన । వ॥ ౬౪. మల్లికార్జునుడునా
మందిరంబున చేర మోహామంతయుదీరె ముదిత
నేడు । పురహరునాతోను పొందుసేయగ నేడు వ
గల్లబాసె నేవనిత నేడు । వానినాతెరలేనె లాన

గా నీవేళ విరహాగ్ని చల్లార వెలదులార । ఖండేం
దుమౌళినాకౌగిటనుండంగ తనుతాపమారెనే త
రుణులార । నాదు వరుసన్నిధికి నేగినమ్మికలను । బ
లికివానినిదో డైప్పుపతని వేగ । వనితనీ వేగ్రశ్రీశైలవా
సుడైన । మల్లికార్జునితేగదే మధురవాణి. ౯౭.

మల్లికార్జున శతకము
సంపూర్ణము.

గోదావరి జిల్లా కాకినాడ నగరం మసీదుపేట లో 1862 సంవత్సరమున ముద్రించ బడిన శ్రీ వేంకటేశ్వర విద్యాసాగర ప్రెస్సునందు 100 కి శతకముల హిందూస్త్రీల పాటలు కథలు దండకములు, పెద్దబాలశిక్షలు వగైరా అనేక రకముల తెలుగు గ్రంథములు సరసమైన ధరలకు అమ్మబడును. ప్రొప్రయిటరు మంగు వేంకట రంగనాథరావు, కాకినాడ.

ప్రచురపత్రిక.

గోస్తనీనదీమాహాత్మ్యము సంస్కృతాంధ్రప్రతిపదార్థములతోను శివానందలహరి భామవేషకలాపము పెద్దకుశలవకథ, అధ్యాత్మరామాయణము, నలచరిత్ర హరిశ్చంద్రచరిత్ర విశ్వగుణాదర్శము, శశిరేఖాపరిణయము సింహాచలక్షేత్రమాహాత్మ్యము పద్మనాభక్షేత్రమాహాత్మ్యము ఇవి నూతనముగా ముద్రించి విక్రయించుచున్నారము.

మంగు వెంకటరంగనాథరావు.

కాకినాడ. సత్రవువీధి.

శ్రీవేంకటేశ్వరవిద్యాసాగరముద్రాక్షరశాల.